సాక్షి
వైఎస్సార్ జిల్లా
శుక్రవారం । 27 । అక్టోబర్ । 2023



గంగ భూములు అన్యాక్రాంతం

గోపవరం మండలంలోని తెలుగుగంగ భూములు అన్యాక్రాంతమయ్యాయి. అధికారుల పర్యవేక్షణ కొరవవడంతో ఈ దుస్థితి నెలకొంది.

-8లో



పక్కాగా ల్యాబ్‌ల నిర్వహణ

ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబుల నిర్వహణ పక్కాగా ఉండాలని రాష్ట్ర టాస్క్‌ఫోర్సు బృందం సభ్యులు జాకీర్ అహ్మద్, రమేష్ అన్నారు.

-8లో

గరిష్ఠం/కనిష్ఠం
35.5/20.3

వాతావరణం

జిల్లాలో గురువారం 20.3 – 35.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.7 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

- కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

బాధ్యతల స్వీకరణ


ఆర్డీఓ మధుసూదన్

కడప సెవెన్‌రోడ్స్: కడప ఆర్డీఓగా మధుసూదన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో అనంతపురంలో పని చేస్తూ ప్రస్తుతం కడపకు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల చేరువ చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రేపు కవి సమ్మేళనం

కడప కల్చరల్: కడప నగరంలోని నేక్‌నామ్ ఖాన్ కళాక్షేత్రంలో శనివారం రాత్రి 9 గంటలకు జాతీయ కవి సమ్మేళనం జరగనుంది. ఈ విషయాన్ని అంజుమన్ తరక్కీ ఉర్దూ జిల్లాశాఖ అధ్యక్షులు సత్తార్ ఫైజీ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా నేతృత్వంలో జరగనున్న ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖ కవులు హాజరై కవితాగానం చేయనున్నట్లు వివరించారు. 22 మంది స్థానిక కవులు, వివిధ రాష్ట్రాల నుంచి 10 మంది కవులు, కవయిత్రులు సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. విశ్రాంత ఉర్దూ ప్రొఫెసర్ సత్తార్ సాహిర్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారన్నారు. ముషాయిరా అనంతరం ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా కవులను సత్కరించనున్నట్లు తెలిపారు.

రూ.16లక్షలు దాటిన వేలం

పోరుమామిళ్ల: మండలంలోని శ్రీ మద్దిమాను గురప్పస్వామి దేవస్థానం వద్ద గురువారం తలనీలాల వేలం పాట నిర్వహించారు. ప్రొద్దుటూరుకు చెందిన చెన్నకేశవ రూ.16 లక్షల 22 వేల 400లకు దక్కించుకున్నట్లు దేవదాయశాఖ ఈఓ నరసయ్య తెలిపారు. షామియానాలు, వంటపాత్రల వేలాన్ని రూ. 4 లక్షల 55 వేలకు చిన్నాయపల్లె శివారెడ్డి పాట దక్కించుకున్నారన్నారు కార్యక్రమంలో రాజంపేట డివిజన్ ఇన్‌స్పెక్టర్ శివయ్య, ఆలయ చైర్మన్ సాయిప్రసాదరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారన్నారు.

వెబ్‌సైట్‌లో మెరిట్ జాబితా

కడప కోటిరెడ్డిసర్కిల్: స్టాఫ్ నర్సు ఉద్యోగ నియామకాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆమోదం పొందిన రివైజ్డ్ ఫైనల్ మెరిట్, బ్యాక్‌లాగ్ సెలెక్షన్ జాబితాను అభ్యర్థుల సమాచార నిమిత్తం వెబ్‌సైట్‌లో ఉంచామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ కేటగిరీ, లోకల్ కేటగిరీ కింద ఎంపికైన అభ్యర్థుల సమాచారం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కడప.ఎన్‌ఐసీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఈనెల 28వ తేదీ ఉదయం 10 గంటలకుతమ కార్యాలయంలోని మీటింగ్‌హాలులో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

1న ప్రజారక్షణ భేరీ

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం నవంబర్ 1వ తేదీన ప్రజారక్షణ భేరీ నిర్వహించనున్నారు. దీనిని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మనోహర్ పిలుపునిచ్చారు. గురువారం కడపలోని వివిధ ప్రాంతాల్లో కరపత్రాలతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తోందని, ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ లాంటి విభజన చట్టంలోని హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు.బీజేపీ రాష్ట్ర ప్రజల్ని నిలువునా మోసం చేసిందన్నారు. సభకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, డి. ఎం.ఓబులేసు పాల్గొన్నారు

హెచ్‌ఎంకు ప్రధాని ప్రశంస


హెచ్‌ఎంను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

రాజంపేట టౌన్: అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని ఆకేపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సీవీ.రమణయ్యశెట్టిని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసిస్తూ లేఖ పంపారు. ఈ విషయాన్ని రమణయ్యశెట్టి గురువారం ఇక్కడ విలేకరులకు తెలిపారు. ఈ ఏడాది మార్చి నెలలో వర్చువల్‌గా పరీక్ష పై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించగా సూచనలను తెలియచేసినందుకు ప్రధాన మంత్రి ప్రశంసిస్తూ లేఖ పంపడం ఆనందంగా ఉందని తెలిపారు. రాబోయే 25 ఏళ్లల్లో భారతదేశం అగ్రదేశంగా నిలిచేందుకు ప్రతిభావంతులైన యువతను దేశానికి అందించాల్సి ఉందని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చి దిద్దుతారన్న నమ్మకం ఉందని పీఎం ఆ లేఖలో పేర్కొన్నారని తెలిపారు.హెచ్‌ఎంను పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించారు.

సర్వేతో సర్వ హక్కులు

- గ్రామకంఠం ఆస్తులకు మహర్దశ
- స్వమిత్వ కింద మూడు దశల్లో సర్వే
- ఆధునిక డ్రోన్ టెక్నాలజీ వినియోగం


ప్రజలకు ప్రాపర్టీ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి (ఫైల్)

కడప సెవెన్‌రోడ్స్: గ్రామ కంఠంలోని ఇళ్లు, స్థలాలు వంటి ఆస్తులకు ఇప్పటివరకు పెద్ద విలువ లేదు. రిజిస్ట్రేషన్లకు అవకాశం లేదు. పైగా ఎన్నో వివాదాలు, వ్యాజ్యాలు. వీటికి యాజమాన్య హక్కులు కల్పిస్తే విలువ ఏర్పడటంతోపాటు పలు సమస్యలకు అడ్డుకట్ట పడుతుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద వ్యవసాయ భూముల సమగ్ర సర్వేతోపాటు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్వమిత్వ (సర్వే ఆఫ్ విలేజెస్ ఆబాది మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్) ద్వారా గ్రామకంఠం ఆస్తుల సర్వే కూడా చేపట్టింది. సర్వే ఆఫ్ ఇండియా, పంచాయతీ రాజ్ శాఖ సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని 2020 డిసెంబరు 21న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లాలో సర్వే వేగంగా సాగుతోంది.

ఎన్నో ప్రయోజనాలు

గ్రామకంఠంలోని ఆస్తులకు సర్వే నిర్వహించి సక్రమ రికార్డులు రూపొందిస్తారు. అనుభవం దారులకు వాటిపై యాజమాన్య హక్కులు కల్పిస్తారు. దీంతో ఆస్తులకు మార్కెట్ విలువ ఏర్పడుతుంది. క్రయ, విక్రయాలు, రిజిస్ట్రేషన్లకు అవకాశం కలుగుతుంది. దాన విక్రయ హక్కులు సంక్రమిస్తాయి. బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణ సదుపా యం పొందే అవకాశం ఉంటుంది. ఆర్థిక లిక్విడిటీ పెంచుతూ కచ్చితమైన భూ రికార్డులను అనుభవం దారులకు అందించడం ద్వారా ఆస్తి వివాదాలు తగ్గించేందుకు వీలు ఉంటుంది.


సర్వే బృందాల ఏర్పాటు

సర్వేలో అప్‌డేషన్ ఆఫ్ హౌస్‌హోల్డ్ రికార్డ్స్, గ్రౌండ్ ట్రూతింగ్ అండ్ గ్రౌండ్ వ్యాలిడేషన్, ఆర్వోఆర్ అనే మూడు దశలు ఉంటాయి. సర్వే నిర్వహణకు టీములు ఏర్పాటు చేశారు. రెవెన్యూ గ్రామ పరిధిలో వీఆర్వో, పంచాయతీ సెక్రటరీ, సర్వేయర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ ఒక బృందంగా ఉంటారు. మండల స్థాయిలో తహసీల్దార్ లేదా డిప్యూటీ తహసీల్దార్, ఈఓఆర్‌డీ, మండల సర్వేయర్‌తో కూడిన బృందం ఉంటుంది. అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీని వినియోగించి గ్రామకంఠంలోని ఇళ్లు, రహదారులు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, కుంటలకు కొలతలు నిర్వహిస్తారు. ప్రతి ఆస్తికి ఒక ప్రాపర్టీ పార్సిల్ నంబరు కేటాయిస్తారు. బ్రిటీషు కాలంలో నిర్ణయించిన గ్రామకంఠం విస్తీర్ణానికి, సర్వే తర్వాత వచ్చిన పీపీఎన్ విస్తీర్ణం సమానంగా ఉండాలి. అప్పుడే ఆ సర్వే సక్రమంగా జరిగినట్లు లెక్క.

- ర్యాండమ్‌గా ఎంపిక చేసిన గ్రామాల్లో మండల పరిధిలో ఈఓఆర్‌డీ పది శాతం తనిఖీ నిర్వహిస్తారు. డివిజన్ స్థాయిలో డీఎల్‌పీఓ ఐదు శాతం గ్రామాలను ర్యాండమ్‌గా ఎంచుకుని 10 శాతం తనిఖీ చేస్తారు. జిల్లా పంచాయతీ అధికారి ఒక్కో రెవెన్యూ డివిజన్‌లో 10 గ్రామాల చొప్పున ఎంపిక చేసుకుని 10 శాతం వాటిలో క్వాలిటీ చెక్ చేయాల్సి ఉంటుంది. సర్వే పూర్తయిన గ్రామాల్లో వెక్టరైజేషన్ అండ్ ప్రిపరేషన్ ఆఫ్ సేఫ్ ఫైల్స్‌ను గ్రామ సర్వేయర్ తయారు చేస్తారు. పంచాయతీ సెక్రటరీలు ఆయా గ్రామాలకు సంబంధించిన అప్‌డేటెడ్ అసెస్‌మెంట్ రిజిస్టర్ పూర్తి చేస్తారు. సేఫ్ ఫైల్స్, 36వ కాలమ్ ప్రొఫార్మాను సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు అందజేస్తారు. కలెక్టర్ అనుమతితో సెక్షన్ 13 కింద గెజిట్ పబ్లికేషన్ నిర్వహిస్తారు.

గ్రామసభల నిర్వహణ..

డిప్యూటీ తహసీల్దార్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహిస్తారు. ముసాయిదా ఆర్వోఆర్ జాబితాలను విడుదల చేసి అభ్యంతరాలు, సవరణలను ఆహ్వానిస్తారు. వీటిని పరిశీలించి ఏడురోజుల తర్వాత తుది జాబితా విడుదల చేస్తారు. వీటిపై కూడా అభ్యంతరాలు వస్తే తహసీల్దార్‌కు నివేదించాల్సి ఉంటుంది. పంచాయతీరాజ్ కమిషనర్ ద్వారా ఆర్వోఆర్ తుది జాబితాను సర్వే ఆఫ్ ఇండియాకు పంపుతారు. వీఆర్వోలు ఈకేవైసీ నిర్వహించాల్సి ఉంటుంది. సర్వే ఆఫ్ ఇండియా ప్రాపర్టీ కార్డులను ముద్రించి పంపుతుంది. ఈ యాజమాన్య ఆస్తి ధ్రువపత్రాలు భద్రతా ప్రమాణాలతో ఉంటాయి. ఈ పుస్తకంలో పొందుపరిచిన ఆస్తుల వివరాలు కాకుండా ఇతర లావాదేవీలు జరిగి ఉంటే ఆ వివ రాల కోసం కొత్త యాజమాన్య ఆస్తి ధ్రువపత్రాలను సచివాలయాలు, మీ-సేవా కేంద్రాల ద్వారా పొందాల్సి ఉంటుంది. రుణాలు, తనఖా చేసినపుడు ఈ ఆస్తికి సంబంధించిన పూర్వపు క్రయ విక్రయ దస్తావేజులు సమర్పించాలంటూ బ్యాంకులు ఒత్తిడి చేయకూడదు. పుస్తకం పోతే తగిన రుసుము చెల్లించి సచివాలయాల్లో డూప్లికేట్ ధ్రువపత్రాన్ని పొందవచ్చు. ఇందులోని సమాచారం తెలుసుకోవాలంటే క్యూఆర్ కోడ్‌ను భూ శోధక్ యాప్ ద్వారా స్కాన్ చేయాలి.



ప్రాపర్టీ కార్డుల పంపిణీ



జిల్లాలోని 625 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ ఫ్లై పూర్తి చేశాం. ఇందులో సర్వే ఆఫ్ ఇండియా 181, ప్రైవేటు సంస్థ 444 గ్రామాల్లో డ్రోన్ ఫ్లై నిర్వహించాయి. 192 మ్యాప్‌లు వచ్చాయి. వ్యవసాయ భూముల స ర్వే నిర్వహించని గ్రా మాలు ఇందులో 60 ఉన్నాయి. 93 గ్రామాల్లో గ్రౌండ్ వ్యాలిడేషన్ పూర్తి చేశాం. 73 గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ ఇచ్చాం. ఆర్ఓఆర్ నిర్వహించిన గ్రామాలు 70. అందులో తుది ఆర్ఓఆర్ 66 గ్రామాల్లో పూర్తి చేశాం. సర్వే ఆఫ్ ఇండియాకు 65 గ్రామాల నివేదికలు పంపగా, ఇప్పటికే 60 గ్రామాలకు సంబంధించిన ప్రాపర్టీ కార్డులు వచ్చాయి. శాసనసభ్యుల ద్వారా వీటిని ప్రజలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టాం. – ధనిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, కడప

సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి

- ఆర్టీసీ ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు


ఉద్యోగులతో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

కడప కోటిరెడ్డిసర్కిల్: ప్రతి ఉద్యోగి తనవంతుగా కార్గోలో నాలుగు బుకింగ్‌లు చేయించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం కడప ఆర్టీసీ బస్టాండులో కార్గో డోర్‌డెలివరీ ప్రచార మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపజోన్ పరిధిలో ఎనిమిది జిల్లాలు ఉన్నాయని, కడప జోన్ మొదటి స్థానంలో ఉండడం అభినందనీయమన్నారు. ఇందుకు సహకరించిన జిల్లాలోని వినియోగదారులు, కార్గో సిబ్బంది, తోటి ఉద్యోగులు, హమాలీలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈనెల 26 నుంచి నవంబరు 25వ తేదీ వరకు డోర్ డెలివరీ ప్రచార మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, అందుకు ఎనిమిది జిల్లాల (వైఎస్సార్, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, చిత్తూరు, తిరుపతి) పరిధిలోని ఉద్యోగులందరూ బుకింగ్ చేస్తే సంస్థ ఆదాయం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొదటిస్థానంలో ఉంచేందుకు సహకరించాలని కోరారు.జిల్లా ప్రజా రవాణాధికారి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు బుక్ చేసుకున్న వాటిని సురక్షితంగా త్వరితగతిన నిర్దేశించిన ప్రదేశాలకు పంపించాల్సిన బాధ్యత కార్గోలో పనిచేస్తున్న హమాలీలు, బుకింగ్‌క్లర్క్‌లదే అని అన్నారు. 84 కేంద్రాల్లో కార్గో సేవలను తీసుకొచ్చినట్లు చెప్పారు. 0–1 కిలోల వరకు రూ. 15, 6–10 కిలోల వరకు రూ. 30తోపాటు జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. చిన్న కవరు మొదలుకొని 50 కిలోల పార్సిల్ వరకు పది కిలోమీటర్ల పరిధి వరకు డోర్ డెలివరీ సదుపాయం ఉంటుందన్నారు. ఏటీఎం ఓసీ హరి, కడప డిపో మేనేజర్ డిల్లీశ్వరరావు, ఏటీఎం కమర్షియల్ జనార్దన్; కడప డిపో అసిస్టెంట్‌మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలను లాభాల బాటలో నడిపించాలి


మాట్లాడుతున్న డీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి

కడప అగ్రికల్చర్: డీసీసీ బ్యాంకు అనుబంధ పరిధిలో నడిచే సొసైటీలను లాభాల బాటలో నడిపించేందుకు సిబ్బంది కృషి చేయాలని డీసీసీ బ్యాంకు చైరపర్సన్ మల్లెల ఝాన్సీరాణి పేర్కొన్నారు. మొండి బకాయిల వసూలుకు తీసుకోవాల్సిన లీగల్ చర్యల గురించి ఓఎస్‌డీ గుర్రప్ప ఆధ్వర్యంలో డీసీసీ బ్యాంకు అనుబంధ సొసైటీ సీఈఓలకు ఒక్క రోజు వర్క్‌షాపును గురువారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ రాష్టంలో ఏ జిల్లాలో కూడా సిబ్బందికి హెచ్‌ఆర్ పాలసీ అమలు పరచలేదన్నారు. కానీ కడప డీసీసీ బ్యాంకులో సొసైటీ సిబ్బందికి హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయడం వల్ల మంచి జీతాలు ఇవ్వగలుగుతున్నామన్నారు. అలాగే సొసైటీ సిబ్బందికి ఆరోగ్య బీమా కూడా కడప డీసీసీ బ్యాంకు ఖర్చులతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కావున సిబ్బంది తమ వంతు బాధ్యతగా సొసైటీలను లాభాల బాటలోకి తీసుకుని రావాలని అన్నారు. అలాగే రైతులకు రుణాలను సకాలంలో మంజూరు చేయాలని తెలిపారు. గడువులోగా రుణాలను చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేయాలన్నారు.అనంతరం సొసైటీ ఉద్యోగులకు బాడ్జీలను అందచేశారు. కార్యక్రమంలో డీసీసీ బ్యాంకు సీఈఓ కందుల రాజేంద్రకుమార్, బ్యాంకు సలహాదారు సహదేవరెడ్డి, పీడీసీ ఇన్‌చార్జి వీరశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పథకాలే గెలిపిస్తాయి

తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డిపెద్దారెడ్డి


మాట్లాడుతున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డిపెద్దారెడ్డి

బద్వేలు అర్బన్: కులం, మతం, పార్టీ చూడకుండా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. విజయవాడ నుంచి బద్వేలు మీదుగా తాడిపత్రికి వెళుతున్న ఆయన కుడా చైర్మన్ సింగసానిగురుమోహన్ ఆహ్వానం మేరకు గురువారం ఆయన ఇంటికి వచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా జగనన్న ప్రజాబలం ముందు ఆవేమీ పనిచేయవని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను గురుమోహన్ దంపతులు సన్మానించారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

కలెక్టర్ విజయరామరాజు


పోరుమామిళ్ల: మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు, చిత్రంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తదితరులు

పోరుమామిళ్ల: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ విజయరామరాజు పేర్కొన్నారు. గురువారం పోరుమామిళ్ల సచివాలయం–4 లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఆర్‌డీఓ వెంకటరమణ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మాట్లాడుతూ రాష్టంలో వైద్యం అందక ఏ ఒక్కరూ బాధపడకూడదనే ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకం అమలు చేస్తున్నారన్నారు. అనంతరం అంగన్‌వాడీ స్టాల్‌ను వీరు పరిశీలించారు. కార్యక్రమంలో యువ నాయకుడు ఆదిత్యారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కె. రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్‌బాషా, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సి బాషా, రాజశేఖర్, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, తహసీల్దారు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

50 పడకల ఆసుపత్రి తనిఖీ

పోరుమామిళ్లలోని 50 పడకల ఆసుపత్రిని గురువారం జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రూ. 3 కోట్లతో నిర్మించిన భవనంతో పాటు, పాత భవనాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. నూతన భవనంలో ఇంకా వైద్య సేవలు ప్రారంభించక పోవడం గురించి వైద్యాధికారులను అడిగారు. ఫర్నిచర్ పూర్తిస్థాయిలో లేదని వైద్యసిబ్బంది సమాధానమిచ్చారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆసుపత్రి పరిస్థితి గురించి, అవసరమైన వసతుల గురించి వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఆసుపత్రికి అవసరమైన ఫర్నిచర్, మెటీరియల్, ఎక్విప్‌మెంట్ త్వరలో వచ్చేలా చర్య తీసుకుంటానన్నారు. రోగులకు సత్వర సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది ముందుండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ వెంకటరమణ, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ చంద్రహాసరెడ్డి, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

బద్వేలు అర్బన్: కష్టపడి చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ వి.వి జయరామరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆయన పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థి దశలో ఎలా ఉండాలి, క్రమశిక్షణతో ఎలా మెలగాలి, లక్ష్యసాధనకు ఎలా కృషి చేయాలి అనే అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థ బలోపేతానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని, విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా పత్రికలు బాగా చదవడంతో పాటు నిఘంటువుల సహకారాన్ని తీసుకోవాలని కోరారు.పదోతరగతిలో అధిక శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, ఎంఈఓ చెన్నయ్య, జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జి.వి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ శోభ

మహిళా సాధికారతే ధ్యేయంగా జిల్లాలో ఏర్పాటైన ఏకైక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ సంబరాలకు సన్నద్ధమవుతోంది. 1973లో స్వాతంత్ర్య సమరయోధులు కోటిరెడ్డి రామసుబ్బమ్మ, కోటిరెడ్డి చొరవతో ఏర్పాటైన విద్యాలయం జిల్లాలోని మహిళల జీవితాల్లో వెలుగులు నింపింది. కళాశాల ఏర్పాటై 50 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో స్వర్ణోత్సవ సంబరాలకు సన్నద్ధమవుతున్న వేళ ప్రత్యేక కథనం.

- కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటై 50 సంవత్సరాలు పూర్తి
- నవంబర్ 11న పూర్వ విద్యార్థుల సమావేశం
- డిసెంబర్‌లో స్వర్ణోత్సవ వేడుకలు



ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల

వైవీయూ: కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల 1973 అక్టోబర్ 19న అప్పటి కోర్టు భవనాల్లో 3.5 ఎకరాల స్థలంలో కళాశాలను ఏర్పాటు చేశారు. తొలుత బీఏ, బీకాంతో ప్రారంభమైన కళాశాల ప్రస్తుతం డిగ్రీతో పాటు పీజీ కోర్సులను సైతం అందిస్తూ స్వయం ప్రతిపత్తి కలిగిన కళాశాలగా ప్రత్యేక గుర్తింపు పొందింది. దశాబ్దం క్రితం కోటిరెడ్డి, రామసుబ్బమ్మల తనయుడు ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన జయభారత్‌రెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం దాదాపు రూ.1 కోటి వెచ్చించి హాస్టల్‌సైతం అధునాతన సౌకర్యాలతో నిర్మించారు. కడప నగర నడిబొడ్డున కళాశాల, చక్కటి రవాణా సౌకర్యం పటిష్టమైన రక్షణ కలిగిన మహిళల వసతిగృహంతో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వంటి వసతులు ఉండటంతో కళాశాలలో సీటు పొందడం అంటే ఆషామాషీ కాదన్నది విద్యార్థినుల మాట. ఇక్కడ చదివిన విద్యార్థులు ఎందరో పలు ఉన్నత స్థానాల్లో ఉండటం కళాశాల విద్యాప్రమాణాలకు గీటురాయి.

వైఎస్‌ఆర్ చొరవతో సరికొత్త సొగబులు..

2004లో జిల్లాకు చెందిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కళాశాల దశ మారింది. 2.5 కోట్ల నిధులు విడుదల చేయడంతో పాటు స్వయానా ముఖ్యమంత్రి హోదాలో 2005లో ఆయనే శంకుస్థాపన చేశారు. 2008 నాటికి నూతన భవనాలు పూర్తయి సరికొత్త రూపును సంతరించుకుంది. అనంతరం 2014లో కళాశాల తొలిసారి న్యాక్ బీ గ్రేడ్ సాధించింది. తాజాగా రెండోసారి న్యాక్ బి గ్రేడ్ సాధించడంతో పాటు స్వయంప్రతిపత్తి హోదాను కొనసాగిస్తోంది.

స్వర్ణోత్సవ సంబరాలు..

కళాశాల ఏర్పాటై 50 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో స్వర్ణోత్సవ సంబరాలను నిర్వహించేందుకు కళాశాల అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా నవంబర్ 11వ తేదీ ఉదయం పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించనున్నారు. దీంతో పాటు పైలాన్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. 1973 నుంచి ఇప్పటి వరకు కళాశాలలో చదివిన విద్యార్థినులు అందరూ హాజరుకావచ్చని కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా సూచించారు. పూర్తి వివరాలకు 9963410546, 9701283665 నంబర్లలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఎస్‌కేఆర్ అలుమ్ని1973 జీమెయిల్.కాంకు వివరాలు పంపవచ్చని తెలిపారు. పూర్వ విద్యార్థుల సమావేశం అనంతరం డిసెంబర్ నెలలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.


ఇక్కడే చదివి.. ఇక్కడే అధ్యాపకురాలిగా..



ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలోనే బీఎస్సీ పూర్తిచేశాను. అనంతరం పీజీ, పీహెచ్‌డీ చేసి జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించాను. తర్వాత పదోన్నతి పొంది డిగ్రీ లెక్చరర్‌గా ఇదే కళాశాలలో ప్రస్తుతం పనిచేస్తున్నాను. గొప్ప చరిత్ర కలిగిన కళాశాలలో చదవడం గర్వంగా ఉంది.

– డాక్టర్ పి. శచీదేవి, జంతుశాస్త్ర విభాగాధిపతి

వేడుకలను విజయవంతం చేయాలి



కళాశాల ఏర్పాటై 50 సంవత్సరాలైన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరపాలని నిర్ణయించాం. ఇందులో భాగంగా నవంబర్ 11న పూర్వ విద్యార్థుల సమావేశం జరగనుంది. కళాశాల ఏర్పాటైనప్పటి నుంచి ప్రస్తుతం చదువుతున్న వారి వరకు అందరూ పాల్గొనవచ్చు. డిసెంబర్‌లో జరిగే స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి. – వేమల సలీంబాషా, ప్రిన్సిపాల్,ఎస్‌కేఆర్–ఎస్‌కేఆర్ కళాశాల, కడప

క్లుప్తంగా

అంబవరంలో ఘర్షణ

వల్లూరు : మండలంలోని అంబవరం గ్రామంలో గురువారం ఘర్షణ జరిగిందని ఎస్‌ఐ పెద్ద ఓబయ్య తెలిపారు. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన వాసు అనే యువకుడు గ్రామంలోని ఓబుల్ రెడ్డికి చెందిన దుకాణానికి వచ్చాడు. అక్కడ మాటా మాటా పెరిగి ఓబుల్ రెడ్డి అతనిపై దాడి చేశాడు. ఈ మేరకు బాధితుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రిమ్స్ మార్చురీలో గుర్తు తెలియని మృతదేహాలు



కడప అర్బన్ : కడప నగర శివార్లలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లో గుర్తు తెలియని నాలుగు మృతదేహాలు ఉన్నట్లు ఆర్‌ఎంఓ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మృతదేహాలకు సంబంధించిన వారి బంధువులు వుంటే వారు తమను నేరుగా వచ్చి సంప్రదించాలని కోరారు.

ద్విచక్రవాహనం ఢీకొని రైతు మృతి

వాల్మీకిపురం : ద్విచక్రవాహనం ఢీకొని ఓ రైతు మృతి చెందిన సంఘటన పట్టణంలోని బైపాస్ రోడ్డులో చోటు చేసుకొంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని ప్యారంపల్లికి చెందిన రైతు వెంకటరమణారెడ్డి (75) సొంత పనుల నిమిత్తం గురువారం వాల్మీకిపురానికి బయల్దేరాడు. వాల్మీకిపురం బైపాస్ రోడ్డులోని గొల్లపల్లె మూడురోడ్ల కూడలివద్ద రోడ్డును దాటుతుండగా వెనుకవైపు నుంచి ఓ ద్విచక్ర వాహనం వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని 108లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో రైతు మృతి చెందాడు. స్థానిక ఎస్‌ఐ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డుప్రమాదంలో వృద్ధుడికి తీవ్రగాయాలు

మదనపల్లె : రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం మదనపల్లె మండలంలో జరిగింది. కోటవారిపల్లె పంచాయతీ ఆడవిలోపల్లెకు చెందిన నాగప్ప కుమారుడు జి.వెంకటరమణ(80) ద్విచక్రవాహనంలో మదనపల్లెకు వస్తుండగా, మార్గమధ్యంలోని రామాపురం ఆంజనేయస్వామి గుడి వద్ద ఆటో వెనుకవైపు ఢీకొంది. ప్రమాదంలో వెంకటరమణ తీవ్రంగా గాయపడగా, స్థానికులు 108 వాహనంలో మదనపల్లె ప్ర భుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం పరి స్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారు. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

31న మెగా జాబ్‌మేళా

వాల్మీకిపురం : ఈ నెల 31వ తేదీన ఉదయం 9గంటలకు స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ క్రిష్ణమూర్తి తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు వివరాలకు 7799587687, 9966086996 నంబర్లలో సంప్రదించాలన్నారు.

తెలుగుగంగ భూములు అన్యాక్రాంతం

- భూమి ఆక్రమించి కంచె వేసిన వైనం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



శ్రీనివాసపురం వద్ద తెలుగుగంగ కాలువను ఆక్రమించి కంచె వేసిన దృశ్యం



కాలువలో దారి కోసం అడ్డుగా వేసిన మట్టికట్ట

గోపవరం : మండలంలోని తెలుగుగంగ భూములు అన్యాక్రాంతమయ్యాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవవడంతో ఈ దుస్థితి నెలకొంది. 2008లో బ్రహ్మంసాగర్ నుండి తెలుగుగంగ ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు కాలువలు తవ్వించారు. పదేళ్ల కాలువలన్నీ నిరుపయోగంగా ఉండేవి. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చెరువులకు తెలుగుగంగ కాలువల ద్వారా సాగునీరు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో గోపవరం చెరువుకు సాగునీరు అందించే తెలుగుగంగ కాలువ పూర్తిగా అన్యాక్రాంతమైంది. కాలువకు ఇరువైపులా ఉన్న భూములను ఆక్రమించి ఏకంగా కంచె కూడా ఏర్పాటు చేశారు. దీంతో దిగువ ప్రాంతంలో ఉన్న సాగు భూముల వద్దకు వాహనాలతో పాటు రైతులు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. అధిక శాతం కాలువలకు ఇరువైపులా ఉన్న భూములన్నీ కూడా అన్యాక్రాంతమయ్యాయి. గోపవరం రెవెన్యూ పొలం 124 సర్వే నెంబరులో శ్రీనివాసపురం సమీపంలో తవ్విన కాలువకు సంబంధించి దాదాపు 60 అడుగుల మేర ఇరువైపులా భూములను ఆక్రమించి కంచె వేశారు. దీంతో పొలాలకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో కాలువకు అడ్డంగా మట్టితో అడ్డుకట్ట వేసి దారి కోసం ఉపయోగించుకుంటున్నారు. సకాలంలో వర్షాలు కురిసి కాలువలకు సాగునీరు వచ్చినా గోపవరం చెరువుకు వచ్చే కాలువ ద్వారా సాగునీరు వచ్చే పరిస్థితి లేదు. సంబంధిత అధికారులు అన్యాక్రాంతమైన కాలువను పరిశీలించి కాలువకు అడ్డంగా వేసిన కట్టను తొలగిస్తే తప్ప నీరు రాదు. తెలుగుగంగ భూములు అన్యాక్రాంతం కావడం పట్ల తహసీల్దార్ దామోదర్‌రెడ్డి ఏమన్నారంటే తెలుగుగంగ అధికారులు కాలువలను పరిశీలించి ఆక్రమణకు గురైనట్లు గుర్తించి తమ దృష్టికి తీసుకువస్తే రెవెన్యూ సిబ్బంది ద్వారా సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అప్పుడు సంబంధిత అధికారులు భూములు అన్యాక్రాంతం కాకుండా బోర్డులు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. కాగా తెలుగుగంగ భూములు అన్యాక్రాంతమైన విషయాన్ని విజయవాడలోని జలవనరులశాఖ కార్యాలయంలో ఈఎన్‌సీ అధికారులకు ఈ ప్రాంత వాసులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అన్యాక్రాంతమైన భూములను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

పోలీసు సిబ్బందికి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



వ్యాసరచన పోటీలను పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారి

కడప అర్బన్ : జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు సిబ్బందికి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని ఏ.ఆర్. సివిల్ విభాగంలోని కానిస్టేబుల్ నుంచి ఎస్‌ఐ స్థాయి వరకు సిబ్బంది పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ సిబ్బందికి 'సోషల్ మీడియా దుర్వినియోగం– సైబర్ మోసాన్ని ఎదుర్కోవడంలో సాంకేతికత ప్రభావం' అనే అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోటీలను ఏ.ఆర్. అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏఆర్ డీఎస్పీ బి.రమణయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు శ్రీశైలరెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్‌రెడ్డి, డీటీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్‌ఐ మధుమల్లేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఐలు స్వామినాయక్, అప్పలనాయుడు, పోలీస్ సిబ్బంది, న్యాయనిర్ణేతలుగా విచ్చేసిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్

- రూ.8.50 లక్షలు విలువైన 7 మోటార్ సైకిళ్లు రికవరీ
- కడప చిన్నచౌక్ సీఐ పి.నరసింహారెడ్డి వెల్లడి



మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్ వివరాలను తెలియజేస్తున్న కడప చిన్నచౌక్ సీఐ నరసింహారెడ్డి

కడప అర్బన్ : కడప నగరంతో పాటు వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మోటార్‌సైకిళ్లను దొంగతనం చేస్తున్న అంతర్‌జిల్లా మోటార్ సైకిల్ దొంగ కుప్పం మల్లికార్జునను కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్, చిన్నచౌక్ సీఐ నరసింహారెడ్డి తమ సిబ్బందితో కలిసి తాడిపత్రి–తిరుపతి రహదారిలో గురువారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 8.50 లక్షలు విలువైన ఏడు మోటార్ సైకిళ్లను రికవరీ చేశారు. గురువారం సాయంత్రం కడప చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలను తెలియజేశారు. అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లెలో నివాసం ఉంటూ ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న కుప్పం మల్లికార్జున జల్సాలకు అలవాటుపడి గతంలో అనంతపురం జిల్లాలో మోటార్‌సైకిళ్ల దొంగతనానికి పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడు. ఇతను కడప, తిరుపతి, మదనపల్లి, ప్రొద్దుటూరు పట్టణాలలో మోటార్ సైకిళ్లను దొంగతనం చేసేవాడన్నారు. ఈ సంఘటనలో నిందితుడిని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన కడప చిన్నచౌక్ ఎస్‌ఐలు తులసీనాగప్రసాద్, పి. రవికుమార్, హెడ్ కానిస్టేబుల్ జె. రామసుబ్బారెడ్డి, కానిస్టేబుళ్లు నాగరాజు, పీవీ శ్రీనివాసులు, బాషా, ఖాదర్‌లను కడప డీఎస్పీ ఎం.డి. షరీఫ్, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ అభినందించారు.

హత్యకేసులో నిందితుడి అరెస్ట్



నిందితుని అరెస్ట్ చూపుతున్న ఎస్‌ఐ నాగేశ్వరరావు

వాల్మీకిపురం : హత్య కేసులో నిందితుడిగా ఉండి తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ నాగేశ్వరరావు తెలిపారు. వివరాలు ఇలా.. నిమ్మనపల్లి శ్రీనివాసులు ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడు. అతను కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. దీంతో 2021 సంవత్సరం నవంబర్ 15న చిత్తూరు సెషన్స్ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంటు జారీ చేసింది. గత రెండేళ్లుగా అతని ఆచూకీ కోసం వెతుకుతున్నా ఫలితం లేదు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ, డీఎస్పీల సూచనల మేరకు స్పెషల్ టీంను ఏర్పాటు చేశారు. ఈ టీం గాలింపు చర్యలు చేపట్టి గురువారం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. నిందితుడిని అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర వహించిన కానిస్టేబుల్ సతీష్ కుమార్, అబ్దుల్లాను అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ, రాయచోటి డీఎస్పీలు అభినందించి, రివార్డును ప్రకటించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల నిర్వహణ పక్కాగా ఉండాలి

పలు పాఠశాలల్లో ల్యాబ్‌లను తనిఖీ చేసిన రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందం



ల్యాబ్ పనితీరు, విద్యార్థుల ప్రతిభను అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందం

కడప ఎడ్యుకేషన్ : జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబుల నిర్వహణ పక్కాగా ఉండాలని రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు మొహమ్మద్ జాకీర్ అహ్మద్, రమేష్‌లు అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం కడప నగరంతోపాటు జిల్లాలో పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్స్ పనితీరును వారు రెండు బృందాలుగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పిల్లలతో మాట్లాడారు. దీంతోపాటు ల్యాబ్ పనితీరు, నిర్వహణ నిధులు వినియోగం, టైమ్ టేబుల్‌లో ఇస్తున్న ప్రాధాన్యతతోపాటు పిల్లల్లో నైపుణ్యాలను పరిశీలించారు. త్వరలోనే నిర్దేశించిన విధి విధానాల ప్రకారం ల్యాబ్ నిర్వహణ చేయాలని సిబ్బందికి సూచించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సక్రమంగా నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్సు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వీరి వెంట సమగ్రశిక్ష ఏఎంఓ ధనలక్ష్మి, ఏపీఓంఓ రామాంజనేయరెడ్డి తోపాటు పలు మండలాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన పంట నమోదు ప్రక్రియ

- ఖరీఫ్ సీజన్‌లో 93,311 మంది రైతులకు చెందిన 204739.9 ఎకరాలలో ఈ–క్రాప్ పంట నమోదు
- 92273 మంది రైతులు 2,01,701 ఎకరాలకు ఈకేవైసీ పూర్తి
- జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్రానాయక్



ఈ క్రాప్ నమోదు వివరాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ (ఫైల్)

రాయచోటి : అన్నమయ్య జిల్లాలో 2023 ఖరీఫ్ సీజన్ పంట నమోదు ప్రక్రియ పూర్తయిందని జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రా నాయక్ తెలిపారు. ఈ మేరకు గురువారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వివరాలను వెల్లడించారు. ఖరీఫ్ సీజన్‌లో 93311 మంది రైతులకు చెందిన 204739.9 ఎకరాలలో ఈ–క్రాప్ పంట నమోదు పూర్తి చేశామని తెలిపారు. అలాగే 2,01,701 ఎకరాలకుగాను 92,273 మంది రైతుల ఈకేవైసీ పూర్తి చేశామన్నారు. అన్నమ య్య జిల్లాలో రైతులు సాగుచేసిన పంట వివరాలు ఈ–క్రాప్‌లో నమోదు చేశామని పేర్కొన్నారు. గ్రామ సభలలో పంట నమోదు వివరాలు, పంట పేరు, సాగు విస్తీర్ణం వివరాలను గ్రామ వ్యవసాయ సహాయకులు చదివి వినిపించాలన్నారు. ఈనెల 29వ తేదీ వరకు రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీకి పంట నమోదు వివరాల జాబితాను ప్రదర్శిస్తారన్నారు. సామాజిక తనిఖీ, గ్రామ సభల ద్వారా ఏవైనా పంట నమోదు వివరాలు తప్పుగా నమోదు చేసినట్లయితే సరిదిద్దడానికి అవకాశం ఉందన్నారు. గ్రామంలోని రైతులందరూ పాల్గొని పంట వివరాలను సరిచూసుకోవాలని కోరారు.

సెల్‌ఫోన్ ద్వారా ఈ–క్రాప్ వివరాలు..

ఈ–క్రాప్ నమోదు వివరాలు రైతులకు సెల్‌ఫోన్ ద్వారా మెసేజ్ చేస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రసీదు కూడా ఇస్తారన్నారు. జాబితాలో తప్పిదాల సవరణకు ఇది చివరి అవకాశమన్నారు. తుది జాబితా ప్రకటనలో ఎలాంటి సవరణలు అంగీకరించరని స్పష్టం చేశారు. నవంబర్ 1వ తేదీ నాటికి తుది జాబితాను రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శిస్తారని వివరించారు.

ఈ–క్రాప్ ఆధారంగా..

ఈ–క్రాప్ ఆధారంగా పంట కొనుగోలు, పంటల బీమా, పంట నష్టపరిహారం వంటి పథకాలు రైతులకు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పంట నమోదుపై జరుగుతున్న సామాజిక తనిఖీ, గ్రామ సభలలో మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు.

విద్యుత్ మీటర్ల ట్యాంపరింగ్ కేసుల్లో 8 మందికి జరిమానా

కడప అర్బన్ : ఏపీఎస్పీడీసీఎల్ విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్ దారెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో 2020 సంవత్సరంలో పోలీసులు, సిబ్బందితో కలిసి విద్యుత్ చౌర్య నివారణలో భాగంగా రాయచోటి పట్టణంలో దాడులు చేశారు. ఈ దాడుల్లో 8 మంది తమ విద్యుత్ మీటర్లలో విద్యుత్ నిరోధకాలను అమర్చి మీటర్లు తక్కువగా తిరిగేలా లేక అసలు తిరగకుండా ట్యాంపరింగ్ చేశారని గుర్తించారు. కడపలోని విజిలెన్స్ అండ్ ఏపీటీఎస్ పోలీస్‌స్టేషన్‌లో 8 మందిపై ట్యాంపరింగ్ కేసులను నమోదు చేశారు. వారిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ కేసుల్లోని నిందితులకు కడపలోని ఫస్ట్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి జి. గీత రూ. 50,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితులలో రాయచోటి పట్టణానికి చెందిన సర్వాని పఠాన్ అమీర్‌ఖాన్, సయ్యద్ మొయినుద్దీన్, షాబాద్ ఆలీఖాన్, ఎన్. వెంకటకృష్ణ ప్రసాద్, షేక్ ముస్తాక్, ఇజాజ్ ఆలీఖాన్, మహబూబ్‌బాషా, షేక్ నశ్యం ఆరిఫ్‌ఖాన్‌లు ఉన్నారు. వీరికి ఈ కేసుల్లో నేరం రుజువయ్యేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ ఆలీఖాన్ వాదనలను కోర్టుకు వినిపించారు. ఈ కేసుల్లో కోర్టుకు హాజరైన పోలీస్ కానిస్టేబుల్ ఎస్. బాలచంద్రను, ఎస్‌ఐ మధుసూదన్‌రెడ్డిని అధికారులు అభినందించారు. ఈ కేసు వివరాలను సీఐ దారెడ్డి భాస్కర్ రెడ్డి విలేకరులకు వివరించారు.

నవంబర్ 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

మదనపల్లె : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, విశాఖ ఉక్కు పరిరక్షణకు నవంబర్ 8న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహులు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 32 మంది ప్రాణత్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8కి 1,000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ కడపలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటుచేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు అమలుచేయకపోవడం శోచనీయమన్నారు. బంద్‌కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్, జయబాబు, విష్ణు, ఓబులేసు, కమలాకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాభిరాముడికి ప్రత్యేక పూజలు



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

వాల్మీకిపురం : టీటీడీ ఆధ్వర్యంలోని వాల్మీకిపురం పట్టాభిరాముడి వార్షిక పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం పవిత్రాలు ప్రతిష్ట కార్యక్రమం కనుల పండువగా సాగింది. ఉదయం సుప్రభాతసేవ, మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవ, తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చతుస్థానార్చనం, స్నపన తిరుమంజనం, హోమాలు వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ వైభవంగా నిర్వహించారు. అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, క్రిష్ణప్రసాద్ భట్టార్, సిబ్బంది క్రిష్ణమూర్తి, నాగరాజ, భక్తులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICE

■ వ్యక్తిగత వ్యవసాయ భూములకు పర్సనల్ రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు మొదలగు వారికి ఆర్థిక సలహాలు మరియు సహాయం చేయబడును. సంప్ర: 9034053557 [T-181]

CHANGE OF NAME

■ I MAHABOOB SAB GARI FATIMA (OLD NAME), in My Husband Passport, D.No: 3/143-A, Trunk Road, CHENNUR, YSR Dist., A.P. Change my name as SYED FATIMA (NEW NAME) W/o. SYED RAHAMATHULLA. [C-777098]

■ I, VEERAMALLU PRABHAVATI (OLD NAME), R/o. H.No. 1-13, KALPANAYUNI CHERUVU, MULAPALLI, RAMAPURAM (M), YSR (DT), A.P., HEREBY CHANGED MY NAME AND ADDRESS AS BALISETTY ASWANI (NEW NAME), D/o. BALISETTY LAKSHMI NARAYANA, MY PASSPORT No. L4533169, PRASENT ADDRESS: 13-GAJULAPETA, RAMAPURAM (M), YSR (DT). [C-1905]

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషీన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710 [HA-41758]

WANTED

■ ఇండియన్ ఆయిల్ పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 11,500/-, న్యూ RTC బస్టాండ్, కడప. సంప్ర: 9705826592. [C-1263353]

■ కడపలో ఉన్న హాస్టల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 9000/-, భోజనము రూం ఫ్రీ. Contact Num: 7702936190, 9885698190. [C-1187655]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221784]

■ నిరుద్యోగులకు శుభవార్త! కడప జిల్లాలో మా సంస్థలో పని చేయుటకు యువతీ/ యువకులు కావలెను. జీ:14వేలు+DA 6వేలు+ఫ్రీ రూం, భోజనం. అ:7th-డిగ్రీ, ITI, డిప్లొమా, కడప. 95024 00350. [L-781076]

■ CDS PU NGO కడపలో పనిచేయడానికి ప్రాజెక్ట్ మేనేజర్ కావలెను, జీతం 21,000/- + TA 1,400/- విద్యార్హత : PG MSW-Sociology), TI NGOలో పని చేసే వ్యక్తులకు ప్రాధాన్యత. అర్జెంటుగా కావలెను ఆసక్తి గల వారు క్రింది ఇమెయిల్‌కి మీ రెజ్యూమ్ 28-10-2023 లోపు పంపగలరు. Email:cdstingokadapa@gmail.com, Mob: 9032656506, 9440758103. [C-1263354]

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వంట/ఇంటి పని చేయుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 20K, ఫోన్: 8977639662, 8977639663 [HA-765]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) VJA, HYD శ్రీమంతులఇళ్లలో వృద్ధుల సేవకు, వంట/ఇంటిపని, బేబీకేర్ కొరకు వర్కర్స్ కావలెను / 24x7 పంపగలము. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 91608 91122, 92814 52838 [B-1266459]

■ ప్రముఖ మ్యాట్రిమోనీమదనపల్లిలో పనిచేయుటకు లేడీ కౌన్సిలర్,లేడీ డేటాఎంట్రీఆపరేటర్& లేడీటెలికాలర్స్‌కావలెను.మంచిజీతం.ఇంటర్వ్యూ : 25, 26, 27, 28, 29/10/2023, 7993450085. [T-1177909]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

ఆకట్టుకున్న పోలీసు ఆయుధాల ప్రదర్శన

- ఓపెన్ హౌస్‌ను తిలకించిన విద్యార్థులు
- అర్థమయ్యేలా వివరించిన ఎస్పీ కృష్ణారావు



ఏకే 47 గన్ గురించి విద్యార్థులకు వివరిస్తున్న పోలీస్ అధికారి



పోలీస్ ఓపెన్‌హౌస్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ కృష్ణారావు

రాయచోటి : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అన్నమయ్య జిల్లా పోలీస్ ప్రధాన గ్రౌండ్‌లో నిర్వహించిన పోలీస్ ఓపెన్‌హౌస్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. గురువారం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌ను జిల్లా ఎస్పీ కృష్ణారావు ప్రారంభించారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలు, సాంకేతిక ఉపకరణాల గురించి విద్యార్థులకు జిల్లా ఎస్పీ స్వయంగా వివరించారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, బాధ్యతలు తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోవడానికి ఓపెన్‌హౌస్ కార్యక్రమం దోహదపడుతుందని ఎస్పీ అన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో భాగంగా పోలీసు ఆయుధాల ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు విధినిర్వహణలో వాడే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాలు సాంకేతిక సాధనలను గురించి పోలీసులు ప్రత్యేకంగా విద్యార్థులకు వివరించారు. ఈ ఓపెన్‌హౌస్ ఎగ్జిబిషన్‌కు విద్యార్థులు తరలివచ్చి తిలకించాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పోలీసుల పనితీరు, రికార్డుల నిర్వహణ గురించి విద్యార్థులకు వివరించామన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని, క్రమశిక్షణ అలవరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. ఈ ఓపెన్‌హౌస్ కార్యక్రమంలో పోలీసులు వాడే జీఎఫ్ రైఫిల్, 380 రివాల్వర్, ఏకే-47, 9ఎంఎం గ్లాక్ పిస్టల్, 7.62 ఎంఎం ఎస్ఎల్ఆర్, ఫెడరల్ గ్యాస్ గన్, వియల్ పిస్టల్ 303 రాయిట్ గన్ 9ఎంఎం కార్బన్, ఇన్‌సాస్ రైఫిల్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, బాంబు డిస్పోజల్ పరికరాలు, గ్రెనేడ్ హెచ్ఈ 36, పలు పరికరాలు కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, అవి పనిచేసే విధానం గురించి ఎస్పీ విద్యార్థులకు, ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. పలు పాఠశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఏఎస్పీ వీబీ రాజ్‌కమల్, ఏఆర్ డీఎస్పీ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

• కుందూతీరం.. ఆహ్లాదకరం



కుందూనదిలో అరకొరగా పారుతున్న నీరు



పచ్చగా ఉన్న వరిపంట

రాజోలి ఆనకట్ట నుంచి మొదలయ్యే కుందూనది తీరం వెంబడి కొంతమంది రైతులు అరకొరగా వస్తున్న నీటిని నమ్ముకొని వరి పంటను సాగుచేశారు. ప్రస్తుతం ఆ పంట వెన్నుదశలో ఉంది. మధ్యాహ్న సమయంలో ఎండలు విపరీతంగా ఉండటంతో ఆ దారిలో వెళ్లే వాహనదారులకు చల్లని గాలి ఆహ్లాదాన్ని పంచుతోంది. – రాజుపాళెం